## ఖర్చులు పెరిగినవి ధాన్యం రేట్లు తగ్గినవి

- వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు



**కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రైతన్నల పడుతున్న కష్టాలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర వెంటనే అమలు చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ రాజు పేర్కొన్నారు. తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు 19,720 రూపాయలు వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతో ఖర్చులు, రైతులు, కౌలు రైతులు ఎకరంకు 40 వేల రూపాయలు ఖర్చు కావడం జరుగుతుంది. ప్రభుత్వం ప్రకటించిన కనీసం మద్దతు ధర కసరత్తు చేయాలన్నారు. రైతులకు తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి ఇప్పటికే జిల్లా నలుమూల గ్రామాలలో రైతన్నలు వరికోతల మొదలుపెట్టారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ సారంగపాణికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోని దయాకర్, పి. దేవకుమార్, ఎస్డి మహబూబ్ బాషా, దోల రామ చంద్రయ్య, చిట్టిబాబు, నరసింహ, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## బసినేని పల్లిలో పెరెంట్స్ కమీటి సమావేశం



**సీతారామపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని బసినేనివల్లి పంచాయితీ ఏసి నగర్‌లోని ఎంపిపి పాఠశాల నందు సోమవారం మధ్యహ్నం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం అంజయ్య, పేరెంట్స్ కమీటి మరియు సర్పంచ్ విజయమ్మ గ్రామంలోని ప్రజలు పాఠశాలలో సమావేశం అయి ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూత నంగా ప్రవేశపెట్టిన మోడల్ ప్రైమరీ స్కూల్ తమ గ్రామంలోని ఎంపిపి పాఠశా లలో ఏర్పాటు చేయాలని తల్లి దండ్రుల కమీటి నిర్వహించడం జరిగింది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి ఏసినగర్‌లో ఉన్న ప్రాధమిక పాఠశాలను మోడల్ ప్రైమరీగా మార్చి ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అలాగే మండలంలోని 14 పంచాయితీల నుండి 5,6 ప్రాధమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూల్స్‌గా మార్చవచ్చునని అధికారులు జిల్లా స్థాయికి ప్రతిపాదన పంపించడం జరిగింది .అందులో ఎస్‌సి ,ఎస్‌టి ఏరియాలలో ఉన్న పాఠశాలలను కనీసం ఒక్క పాఠశాలను కూడా సెలెక్ట చేయకపోవడం దురదృష్టకరమని గ్రామస్తులు వాపోతున్నారు.

## విద్యార్థినిలు లైంగిక దాడులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి



**ఆత్మకూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** రెండురోజుల క్రితం జిల్లాలో ఓ విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడితో ఆత్మకూరులో విద్యార్థులకు లైంగిక దాడులపై ఆత్మకూరు సిఐ గంగాధర్ అవగాహన కల్పించారు. ఆత్మకూరులోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం అన్ని తరగుతల విద్యార్థినిలకు పాఠశాల ఆవరణలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ఆదేశాలతో ఆత్మకూరు డియస్పీ కె.వేణుగోపాల్ సూచనలతో వారం రోజులపాటు సర్కిల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో విద్యార్థినిలకు , ఉపాధ్యాయులకు ఈ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని సిఐ గంగాధర్ తెలిపారు. రెండురోజుల క్రితం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో ఓ విద్యార్థినిపై స్కూల్ వ్యాన్ డ్రైవర్, మరో యువకుడు పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డారనిఈ విషయంలో విద్యార్థి ప్రవర్ధనలో వస్తున్న తేడాను గమనించిన తల్లిండ్రులు విద్యార్థినిని ప్రశ్నించగా జరిగిన ఘటన వివరించడంతో విషయం వెలుగులోకి వచ్చిందని దీంతో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని అనిన పాఠశాలల్లో విద్యార్థినిలకు లైంగిక దాడులపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేస్తున్నామన్నారు. ఎవరైనా లైంగిక సంబంధిత వేధింపులకు పాల్పడుతున్నట్లు నుమానం కలిగిన వారి చర్యల పట్ల సందేహం కలిగినా అటువంటి వ్యక్తుల గురించి తల్లిదండ్రులకు, సన్నిహితులకు , పోలీసులకు తెలియపరచాలన్నారు. త్వరలో పాఠశాలల సమీపంలో సిసికెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. సిఐగారి సూచనలు పాటిసూత విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ విద్యార్థులకు తెలిపారు. సైడ్ స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు వాగాల శ్రీహరి పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులురాలు వసుంధరల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించాలి : చల్లా



**వింజమూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో నెలకొన్న భూ సమస్యలను రెవెన్యూ అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాద వ్ సోమవారం తహశీల్దార్‌ను కోరారు. మండలంలో పలు పంచాయతీలోఅత్యధికంగా భూ సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొ ంటున్నారని రైతులు ఇబ్బందులను గమణించి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇటీవల ప్రజా దర్బార్ నిర్వహించి రైతులు వద్ద నుండి వినతిపత్రాలను స్వీకరించారని ఈ నేపథ్యంలో ప్రతి మండలంలో దేశం నేతలు ఆయా పరిధిలోని గ్రామాల్లోని రెవెన్యూ సమస్యలు పరిష్కారం కొరకు రైతులతో కలిసి తహశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు చిలకల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు గంగపట్ల వెంగయ్య, నీలం పెరుమాలు, ఐటీడీపీ ఇన్‌ఛార్జీ ఆరికొండ శ్రీనివాసులు, దుద్దిగుంట శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## కండలేరులో 53.769 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం(రావూరు) ,ఫిబ్రవరి10ప్రభాతవార్త :** మండ లంలోని కండలేరు జలాశయంలో సోమవారం ఉదయానికి 53. 769 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలి పారు. జలాశయంనుండి అవుట్ ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 795 క్యూసెక్కులు,1వ బ్రాంచి కెనాల్ నుండి 70 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 70 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 170 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1035 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## ఉపాధి పనులు పరిశీలన



**సైదాపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనంతమడుగు గ్రామ సచివాలయం పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్లను ఆయన తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించి వారికి గిట్టుబాటు ధర వచ్చే విధంగా పనులు చేయించాలని తెలిపారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ సురేంద్ర తదితరులు ఉన్నారు.

## నేడు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు

**సైదాపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేములచేడు, కమ్మవారిపల్లి, సైదాపురం గ్రామాల్లో పల్లెపండుగ పథకం కింద మంజూరైన సిమెంటు రోడ్లకు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మంగళవారం ప్రారంభోత్సవాల కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం



**ఉదయగిరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కాలేజీలలో ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. సోమవారం గండిపాలెం వైద్యఅధికారిణి డాక్టర్ ఎం.శివ కల్పన, సూపర్‌వైజర్ అంకమ్మ, గన్నేపల్లి గడ్డంవారిపల్లి హైస్కూల్ నందు విద్యార్థులకు నులి పురుగులు నివారణ గురించి అవగాహన కల్పించి మాత్రలు మింగించారు. ఉదయగిరి బీసీ కాలనీలో డాక్టర్ ఎన్ఎన్ వినీత, కలసపాటి వెంకట సుబ్బయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పిల్లలకు చేతులు పరిశుభ్రత గురించి వివరించారు. ఉదయగిరి సూర్య స్కూల్ నందు సీహెచ్ఓ శివకుమారి మాత్రలు పంపిణీ చేశారు. మండల వైద్యాధికారిణి శివ కల్ప మాట్లాడుతూ సోమవారం 59 అంగన్‌వాడీ సెంటర్లు, 60 ప్రభుత్వ పాఠశాలలు, 9 ప్రైవేటు పాఠశాలలు ఒక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, మూడు ప్రైవేటు జూనియర్ కాలేజీలు, రెండు డిగ్రీ కాలేజీలోని దాదాపు 8348 మంది విద్యార్థులకు గాను 8121 మంది విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేసి 97 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. సోమవారం స్కూల్ రాని విద్యార్థులకు 17వ తేదీ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు.

## నులి పురుగుల నివారణతో ఆరోగ్యం- సీడీపీఓ



**ఉలవపాడు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఆరోగ్య వంత మైన పిల్లలకోసం నులిపు రుగుల నిర్మూలన కార్య క్రమం నిర్వహించమని ఐసీడీఎస్ ప్రాజెక్ట సీడీపీఓ అరుణ పేర్కొన్నారు. జాతీ య నులిపు రుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రమైన ఉలవపాడు రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ, సూపర్‌వైజర్ అంజమ్మతో కలిసి నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం ప్రారంభించి పిల్లలకుమాత్రలు వేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ అరుణ మాట్లాడుతూ మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. నులిపురుగులు ఉంటే పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత ఉంటుందని అందువలన నులిపురుగుల మాత్రల ద్వారా నశిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త పద్మ, ఆశా వర్కర్ జయలక్ష్మీ, అంగన్‌వాడీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఛాతినొప్పిని నిర్లక్ష్యం చేయొద్దు

**వింజమూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఛాతినొప్పి వస్తే గ్యాస్ ట్రబుల్ కదా చిన్నదే కదా అనుకోకుండా దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డీడీఓ డాక్టర్ కార్తీక్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సీహెచ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవిడ్ అనంతరం అత్యధిక మరణాలు గుండె పోటు కారణం అవుతున్నాయన్నారు. గుండె వ్యాధుల బాధితులు సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్టెమీ ఇంజక్షన్ ను ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచిందన్నారు. సహజంగా ఛాతి నొప్పి వచ్చే గ్యాస్ ట్రబుల్ అని నిర్లక్ష్యంగా ఉండడం సర్వసాధారణమని కానీ చిన్న పాటి నొప్పి వచ్చిన దగ్గర్లోని వైద్యశాలకు వెళ్లి చిన్న చిన్న పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ఛాతి నొప్పి వచ్చినప్పుడు వైద్యులు పరీక్షిస్తే గుండె సంబంధిత వ్యాధులు పరీక్షల్లో చేరితే నిర్ధారణ అయితే స్టెమి ఇంజక్షన్‌తో గుండె పోటు వచ్చిన వ్యక్తికి రక్షించేందుకు వీలుంటుందన్నారు. సుమారు40వేల విలువ కలిగిన ట్రోంబో లిసీస్ ఇంజక్షన్ సిద్ధంగా ఉన్నాయన్నారు. గుండె నొప్పి వచ్చిన తొలి గంటలో మనిషి ప్రాణాలు కాపాడేందుకు ముఖ్యమన్నారు. అలాంటి సమయంలో స్టెమి ఇంజక్షన్ వేయడం వలన వారికి ప్రాణాపాయం తప్పుతుందన్నారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్సకు జిల్లా వైద్యశాలకు పంపడం జరుగుతుందన్నారు. కావున ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేయకుండా గుండె నొప్పి వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి స్టెమి ఇంజక్షన్ వేయించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత,

## ధాన్యంకు గిట్టుబాటు ధర కల్పించండి



**బిట్రగుంట ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో వరి ధాన్యం పండించే రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మండల సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల తాసిల్దార్ సురేష్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు కార్యదర్శి రెహనా బేగం మాట్లాడుతూ జిల్లాలో అన్నిచోట్ల వరి కోతల ప్రారంభమైనాయని వెంటనే ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. స్వామినాథం కమిషన్ సిఫార్సుల మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



**కోవూరు,ఫిబ్రవరి 10ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకుడు ఎం. వెంగయ్య మాట్లాడుతూ వ్యవసాయ ఖర్చు ఎకరాకు 40 వేలు అవుతుందని, ధాన్యం కొనుగోలు విషయంలో మాత్రం ప్రభుత్వం కొన్ని నిబంధనలతో తేమ శాతంతో పుట్టి ధాన్యం 19,500 ఇస్తామంటున్నారన్నారు. అయితే కోవూరు ప్రాంతంలో ఆరబోసుకోవడానికి కళ్లాలు గానీ, డ్రైయర్లు గానీ లేవన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందించేందుకు అన్న ప్రాంతాల్లో అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ప్రతి పంచాయతీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గోతాలు అందుబాటులో ఉంచాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. అనంతరం తహసీల్దార్ నిర్మలానంద బాబాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బుజ్జయ్య, ఎస్‌కే బాబు, ఎస్‌కే అఫ్రోజ్, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, శేషయ్య, రమణయ్య, చాన్‌బాషా, హరి, గోవర్ధన్, కాలేషా, విజయకుమార్‌లు ఉన్నారు.

## రైతులు గుర్తింపు సంఖ్యకు నమోదు చేసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 10ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రైతులు రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను తప్పక నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో ఈ ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతుకు ఒక గుర్తింపు సంక్య ఇవ్వడం జరుగుతుందని, ఈ గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టర్ పోర్టల్‌లో నమోదు చేసి భూమి గల ప్రతి రైతుకు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా విడుదల చేసే సబ్సిడీలు, ఇతర పథకాలకు ఈ సంఖ్య అధికారికంగా గుర్తింపుగా పనిచేస్తుందన్నారు. రైతులు ఈ సంఖ్య కోసం నమోదు చేసుకునేందుకు తమ ఆధార్ నెంబర్ , దీంతో పాటు ఆధార్ అనుసంధానమైన ఫోన్ నెంబర్ , పట్టాదారు పాసు పుస్తకం తీసుకుని వారి వారి గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రంలో ఉన్న వ్యవసాయ సహాయకులు కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవలన్నారు. ముఖ్యంగా పంట రుణాల పెట్టుబడి సాయం , సూక్ష్మసేద్యంపై రాయితీ పొందేందుకు ఈ సంఖ్య ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాషిణి, చైతన్య, రైతులు ఉన్నారు.

## 11090 మంది చిన్నారులకు నులిపురుగుల మాత్రలు

**రాపూరు,ఫిబ్రవరి10ప్రభాతవార్త :** జాతియ నులిపురుగుల నిర్మూలనలో బాగంగా సోమవారం రాపూరు మండలంలోని 11090 మంది చిన్నారులకు నులిపురుగుల నివరణా మాత్రలు పంపిణీ చేసినట్లు వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి తెలిపారు. మండలంలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల 12080 మందికిగాను 11090 మందిచేత ఆల్బెండోజల్ మాత్రలుమింగించినట్లు తెలిపారు. మండలంలోని 181 ప్రభుత్వ మరియు ప్రవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు ఈ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 98 శాతం మంది చిన్నారులకు ఈ మాత్రలు ఇవ్వగా మిగిలిన వారికి 17వ తేది ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్యధర్మేంధ్ర, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మరమ్మత్తులకు నోచుకోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



**వింజమూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీలో గడిచిన ఏడు నెలల క్రితం పిడుగుపాటుకు విద్యుత్‌ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులకు గురి అయినప్పటికి ఇప్పటి వరకు కనీసం మరమ్మత్తులు చేసిన దాఖాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌పార్మర్ పరిధిలో రైతులు వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. దాదాపుగా 12 ఎకరాల మామిడి పంటకు నీరు అందక మామిడి తోట ఎండిపోతుందని, పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. ప్రస్తుతం మామిడి పూత దశలో ఉండడం, నీరు లేక ఎండిపోవడం చూసి రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని వారు వేడుకుంటున్నారు.

## విద్యార్థులకు నులుపురుగులు మాత్రలు పంపిణీ



**చేజర్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో జాతీయ నులు పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు మాత్రం సోమవారం పంపిణి చేశారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు విద్యార్థులందరికి నులిపురుగులు మాత్రలు పంపీణి చేశారు. చేజర్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని 4727 మంది విద్యార్థులకు 4569 మంది విద్యార్థులకు ఆల్బెండ్ జోల్ మాత్రలు పంపీణి చేశారు. అలాగే చిత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి నవీన్‌రెడ్డి ఆద్వర్యంలో నులిపురుగులు మాత్రలు పంపీణి చేశారు. అంగన్‌వాడీ ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల విద్యార్థులు 2642 మంది విద్యార్థులకు గాను 2423 మంది విద్యార్థులకు అల్బెండ్ జోల్ మాత్రలు పంపీణి చేశారు. అనంతరం వైద్యాధికారి నవీన్‌రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు ఆల్బెండ్‌జోల్ మాత్రలు వేసుకోవడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. తప్పకుండా విద్యార్థులు అందరూ మాత్రలు వేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గోన్నారు.

## శ్రీకొలను హైస్కూల్లో విద్యార్థినలకు అవగాహనా సదస్సు



**అనుమనముద్రంపేట, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలం శ్రీకొలను గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో విద్యార్థినిలకు లైంగిక దాడులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సోమవారం సంగం సిఐ వేమారెడ్డి అవగాహనా సదస్సును నిర్వహి ంచారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో ఆత్మకూరు డియస్పీ కె.వేణుగోపాల్ సూచనలతో సర్కిల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠవాలల్లో విద్యార్థినిలకు, పాఠశాల ఉపాధ్యాయులకు ఈసదస్సులు నిర్వహిస్తున్నామని సిఐ వేమారెడ్డి తెలిపారు. రెండు రోజులక్రితం వెలుగులోకి వచ్చిన ఓ ఘటనతో ఈ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని పాఠశాలల్లో విద్యార్థినిలకు లైంగిక దాడులపై గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పిస్తు పలు సూచనలు చేస్తున్నా మన్నారు. ఎవరైనా లైంగిక సంబంధిత వేధింపులకు పాల్పడుతున్నట్లు అనుమానం కలిగిన వారి చర్యల పట్ల సందేహం కలిగినా అటువంటి వ్యక్తుల గురించి తల్లిదండ్రులకు, సన్నిహితులకు,పోలీసులకు తెలియజేయాలని సిఐ వేమారెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎస్‌పేట ఎస్ఐ ఎ.సైదులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## 97శాతం విద్యార్థులకు మాత్రలు పంపిణీ



**లింగసముద్రం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా లింగసముద్రం మండల పరిధిలోని 45 అంగన్‌వాడీ కేంద్రాలలో, 47 ప్రభుత్వ పాఠశాలల్లో, 5 ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగులు మాత్రలు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 5217 మంది పిల్లలకు నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయబడ్డాయి. 97 శాతం మంది విద్యార్థులకు మాత్రలను ఇవ్వడం జరిగింది. గైర్హాజరైన పిల్లలందరికి ఫిబ్రవరి 17వ తేదీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేయబడును. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులైన డాక్టర్ రమేష్, డాక్టర్ అనురాధ, సీహెచ్ఓ శ్రీనివాసులు, పర్యవేక్షకురాలు క్షత్రియ కుమారి, మహబూబ్ భాషా, పర్యవేక్షకుడు మండల పరిధిలోని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈకార్యక్రమం విజయవంతం చేసినందుకు సిబ్బందికి డాక్టర్ రమేష్ అభినందనలు తెలిపారు.

## నులిపురుగుల మాత్రలు పంపిణీ



**దగదర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దగదర్తి జడ్పీహెచ్ స్కూల్‌లో నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల నులి పురుగుల మాత్రలు పంపిణీ కార్యక్రమం వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ వీర పాండియన్ ఆదేశాల మేరకు డాక్టర్ అఖిల నిర్వహించారు. ఉపాధ్యాయులకు నులి పురుగుల మాత్రలు మింగించారు. నులి పురుగుల మాత్రలు మింగించడం ద్వారా కలిగే ఉపయోగాల గురించి వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైరిస్క్ గర్భిణికి పురుడు పోసిన జీజీహెచ్ డాక్టర్లు



**నెల్లూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త-వైద్యం :** హైరిస్క్‌తో కూడిన నిండు గర్భిణీకి ఆపరేషన్ చేసి తల్లి, బిడ్డను కాపాడిన సంఘటన సోమవారం నగరంలోని సర్వజన ఆసుపత్రిలో చోటు చేసుకుంది. వివరాలను ఆసుపత్రిలో గైనకాలజి హెచ్‌డీ డాక్టర్ గీతా లక్ష్మీ, హెచ్ఏఎస్ కమిటీ సభ్యులతో కలిసి వివరించారు. కావలి పరిధిలోని మోచర్ల గ్రామానికి చెందిన నిరుపేదరాలైన 25 ఏళ్ల పారాబత్తిన రజని నిండు గర్భిణీ అన్నారు.ఆమెకు తీవ్రమైన జ్వరంతో పాటు నొప్పులు ప్రారంభమయ్యాయన్నారు. కావలి ఏరియా ఆసుపత్రికి వెళ్లగా వారు హైరిస్క్ కూడిన కేసంటూ పెద్దాసుపత్రికి పంపించారు. ఇక్కడ ఆమెకు పరీక్ష చేయగా డెంగీ జ్వరంగా తేలిందన్నారు. అంతే కాకుండా ప్లేట్‌లెట్ రక్తకణాలు 40 వేలు కూడా లేవన్నారు. ఆలస్యం చేస్తే లివర్ డామేజ్ అయ్యే అవకాశం ఉందన్నారు. గర్భిణీ రజనీతో పాటు కేవలం ఒక ముసలామె వచ్చిందన్నారు. రక్తకణాలు కూడా పెద్దాసుపత్రిలో లేకపోవడంతో ఖర్చు పెద్దాసుపత్రి డాక్టర్లు భరించి బయట నుంచి బిపాజివ్ రక్తకణాలు తాము ఏర్పాటు చేసి ఆపరేషన్ చేసి తల్లి, బిడ్డను కాపాడడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న హాస్పిటల్ డవలప్‌మెంట్ సొసైటీ కమిటీ కోఆర్డినేటర్ యమవర్తి శ్రీనివాసులు, సభ్యులు మొగరాల సురేష్, బ్రహ్మానందరెడ్డి, తదితరులు ఆపరేషన్‌ను విజయవంతం చేసిన గైనకాలజి, హెచ్ఓడీ గీతాలక్ష్మీని, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారిని ఘనంగా సన్మానించారు.

## గుర్తింపు సంఖ్య ద్వారా వ్యవసాయ సేవలు సులభతరం



**సైదాపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మండలంలోని భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్య ద్వారా వ్యవసాయ సేవలు సులభతరం అవడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారిణి హైమావతి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ గుర్తింపు సంఖ్య ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు సబ్సిడీలు, పంట ల భీమా వంటి ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీపై సూక్ష్మపోషకాలు, సూక్ష్మసేద్యంపై రాయితీ, పంట రుణాలు, పెట్టుబడి సాయం వంటి పథకాలు పొందవచ్చని ఆమె తెలిపారు. అందువలన ప్రతి రైతు వారి ఆధార్ నెంబరు, ఆధార్ అనుసంధానమైన ఫోన్ నెంబరు, పాస్ బుక్ తీసుకుని గ్రామ సమీపంలో ఉన్న రైతు సేవ కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రిజిష్టర్ నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

## నులి పురుగులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**సైదాపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** విద్యార్థులు నులి పురుగులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి నిత్యప్రశాంతి సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సైదాపురంలోని జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులి పురుగులు రావడం వలన రక్తహీనత వస్తుందని, దాని వల్ల పిల్లల్లో చురుకుదనం, సరిగ్గా చదువుకోలేక పోవడం జరుగుతుందని తెలిపారు. గోళ్ళు శుభ్రంగా ఉంచుకుని ఆడుకున్న తరువాత, తినే ముందు అదే విధంగా మరుగుదొడ్డి ఉపయోగించిన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక అంశాల పట్ల మరింత అవగాహన అవసరం




**కోవూరు,ఫిబ్రవరి 10ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి కేవలం పుస్తక జ్ఞానం సంపాదించుకుని దీంతో పాటు సాంకేతిక అంశాల పట్ల కూడా అధ్యయనం చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ పేర్కొన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అమర్ రాజా ఎనర్జీ మెబిలిటీ సంస్థ ఆధ్వర్యంలో క్వాలిటీ సర్కిల్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని సాంకేతిక అంశాలను మరింత పెంపొందించుకోవాలన్నారు. అమర్‌రాజా ఎనర్జీమెబిలిటీ లిమిటెడ్ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ ఆర్. భరత్‌కృష్ణ మాట్లాడుతూ నాణ్యమైన ప్రమాణాలను చురుకుగా పర్యవేక్షించడానికి ఇటువంటి సదస్సులు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా సిక్స్ సిగ్మా వంటి క్వాలిటీ మేనేజ్‌మెంట్, క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ టెక్నిక్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పద్మశ్రావ్య, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్ ఉన్నారు.

## విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణి



**జలదంకి, ఫిబ్రవరి10, ప్రభాతవార్తః** జలదంకి మండలంలో 98శాతం అల్బెండజోల్ మాత్రలను విద్యార్థు లకు పంపిణి చేసిశారు. జాతీయ నులిపురగుల నివారణ దినోత్స వంలో భాగంగ సోమవారం జలదంకి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఈకార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగ డాక్టర్ శ్రీనివా సరావు, లక్ష్మిలు తమ బృందాలతో మండలంలోని అంగన్‌వాడి కేంద్రాలు, అన్ని ప్రభుత్వ, ప్రవేట్ విద్యాసంస్థలలో ఈమాత్రల పంపిణీకి శ్రీకారం చుట్టారు. 1,19లోపు వయస్సు న్న పిల్లలకు ఇవి అందించారు. మొత్తం 4984మందికి వేయవలసి వుండగ 4877 మందికి వేసినట్లు డాక్టర్ శ్రీనివాసులు తెలిపాడు. స్కూళ్ళకు హాజరు కానివారికి ఈనెల 17 అందిస్తామని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునరెడ్డి చొరవ స్ఫూర్తిదాయకం



**కోవూరు,ఫిబ్రవరి 10ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడైన వి. మల్లికార్జునరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని తన సొంత నిధుల నుంచి ఆస్పత్రికి అవసరమైన బకెట్‌లు, మగ్గులు పంపిణీ చేయడం ఇతరులకు స్ఫూర్తిదామకమని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వీటిని సూపరింటెండెంట్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మల్లికార్జునరెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్సు ప్రసూన లత, తదితరులు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా



**నెల్లూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త – కలెక్టరేట్ :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదవాళ్ళకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని గాంధీ బొమ్మ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ఇళ్ల స్థలం లేని వారితో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయింపులు గ్రామాల్లో మూడు సెంట్లు నగరాల్లో రెండు సెంట్లు అదేవిధంగా ఇల్లు కట్టుకోవడానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తానని ప్రకటించారు కానీ నేటికీ ఎనిమిది నెలలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు అర్హులైన వారికి ఏ ఒక్కరి కూడా ఇళ్ల స్థలాలు కేటాయించినట్లు దాఖలాలు లేవు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు దరఖాస్తు కోసం ప్రజలు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న ఆన్లైన్లో దరఖాస్తు ఓపెన్ కావడం లేదని అధికారులు చెబుతూ పంపించేస్తున్నారు. ఇది కూటమి ప్రభుత్వం వైఫల్యం పేద ప్రజలకు చేస్తున్నటువంటి దగా ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం పై ఉంది ఇలాగే చేస్తే కూటమి ప్రభుత్వం అధికారాన్ని కోల్పోవాల్సి వస్తుంది. ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మండిపడ్డారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు భక్తి లేవు చదువుకునే వారికి విద్యా దీవెన లేదు నీకు 15 వెలు నీకు 15 వెలు విద్యార్థులు చదువులకు ఇస్తానని చెప్పిన మాటలు మాటలకే పరిమితం అయ్యాయి కాలేజీల్లో చదివే విద్యార్థులు విద్యా దీవెన ఇవ్వకుంటే ఎలా చదవాలి యాజమాన్యం ఫీజులు కట్టమని ఒత్తిడి చేస్తున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ తెరిచింది. చాలు ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన విద్యార్థుల పక్షాన పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి రామరాజు, సిపిఐ నగర కార్యదర్శి అరిగెల సాయి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయ్, జిలాని ఖాన్, విజయమ్మ, సరోజిని, సంపూర్ణమ్మ, జ్యోతి, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కాలువను ఆక్రమించిన పచ్చి పులుసు వెంకటేశ్వర్లు పై చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు ఫిబ్రవరి 10, ప్రభాత వార్త – కలెక్టరేట్ :** ఆత్మకూరు గ్రామ పంట కాలువలను, అలుగు వాగును, స్మశాన భూములను ఆక్రమించుకొని పచ్చిపులుసు వెంకటేశ్వర్లు అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి రైతులను ఇబ్బందులుకు గురి చేస్తున్నారని అధికారులు విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య ఆధ్వర్యంలో పలువురు దళిత నేతలు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వే నెంబర్ 898 ఆత్మకూరు చెరువు అలుగు కాలువ ఈ కాలువ అలుగులో కలిసి ప్రాంతాన్ని ఆక్రమించుకొని సుమారు 20 ప్లాట్ లను ఏర్పాటు చేసుకుని విక్రయించారన్నారు. తన ప్లాట్లకు సంబంధించి రోడ్డు నిర్మాణం కోసం వెంకటరావు పల్లె, నర్సాపురం గ్రామాల పొలాలకు సాగునీరు అందించే ఆ కాలువ ను ఆక్రమించి కాలువ చుట్టూ ప్రహరీ గోడను కూడా నిర్మించాదన్నారు. అధికారులు ఈ లేఅవుట్లను సందర్శించి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వ్యక్తిగత శ్రద్ధ పెట్టి అర్జీలు పరిష్కరించండి

**– వేదికకు మొత్తం 409 అర్జీలు**

**నెల్లూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త – కలెక్టరేట్ :** ప్రజా సమస్యల పరిష్కార



వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారానికి వ్యక్తిగత శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అధికారులనుఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో ఉదయ భాస్కర్ రావు, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పిడి గంగా భవాని, డిపిఒ శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్య లపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరిం చేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశా లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు. పదే పదే రీఓపెన్ అవుతున్న వాటిని ప్రత్యేకంగా పరిశీలించడం జరుగుతుందన్నారు.

**– ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మొత్తం 409 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 160, మున్సిపల్‌శాఖకు సంబంధించి 31, పోలీసు శాఖకు సంబంధించి 93, సర్వే 33, పంచాయతీ రాజ్ శాఖ 16 కాగా మిగిలినవి ఇతర విభాగాలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొ న్నారు.

## మెరుగైన ఆరోగ్యం కోసం నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 10ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినం పురస్కరించుకుని విద్యార్థులకు ఈ మాత్రలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచులక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయిని ఝాన్సీరాణి, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, గీతామాధురి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## డ్రోన్ ద్వారా ఇళ్లకు సర్వే



**కోవూరు,ఫిబ్రవరి 10ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడేగుంట గ్రామ పంచాయతీలో ఉన్న గృహాలను జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం డ్రోన్ ద్వారా సర్వే చేసే కార్యక్రమాన్ని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో రోవర్ ద్వారా స్వామిత్వ సర్వే కార్యక్రమాన్ని చేపడు తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కరుణకుమారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సర్వేయర్లు ఉన్నారు.

## లోకోస్ యాప్‌లో పారదర్శకంగా పూర్తిచేయాలి



**కోవూరు,ఫిబ్రవరి 10ప్రభాతవార్త :** కోవూరు సంఘమిత్ర ఏరియా పరిధిలోని ఆరు మండలాలకు సంబంధించిన ఏపీఎంలు, సీసీలు, వీవోఏలకు సోమవారం స్థానిక సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో లోకోస్ యాప్‌పై విజయవాడ నుంచి వచ్చిన సీఆర్‌పీలు పుణ్యవతి, వినులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ లోకోస్ యాప్‌లో ప్రతి పొదుపు గ్రూపుకు సంబంధించిన గ్రూపు సభ్యులు వారికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ యాప్‌లో తప్పక నమోదు చేయాలన్నారు. గతంలో కేవలం మన రాష్ట్రానికే పరిమితమైన ఈ పొదుపు రుణాలకు సంబంధించిన వివరాలు ప్రస్తుతం యావత్ భారతదేశానికి అనుసంధానం చేసేలా ఈ లోకోస్ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ లోకోస్ యాప్‌లో పూర్తిస్థాయిలో వివరాలు నమోదు చేస్తే అనంతరం కేంద్రం నుంచి నిధులు విడుదల చేసేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. సాధ్యమైనంద త్వరలో ఈ లోకోస్ యాప్‌లో నమోదు చేసే కార్యక్రమానిన సంబంధిత గ్రామంలోని ఏపీఎంలు, సీసీలు, వీవోఏలు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు సంబంధించిన ఏపీఎంలు సుబ్బరాజు, కృష్ణవేణి, అంకమ్మ, రవిశంకర్‌రెడ్డి, ఆరు మండలాలకు సంబంధించిన సీసీలు, వీవోఏలు ఉన్నారు.

## ఇన్‌చార్జి మంత్రితో దినేష్‌రెడ్డి భేటీ



**కోవూరు,ఫిబ్రవరి 10ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను సోమవారం ఏపీఈఎంసీఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలంపాటి రాజా విజయంపై పార్టీ శ్రేణులు చేయాల్సిన కార్యక్రమాలపై ప్రత్యేకంగా చర్చించారు.

## రెండు రోజుల పాటు విద్యుత్‌కు అంతరాయం



**కోవూరు,ఫిబ్రవరి 10ప్రభాతవార్త :** కోవూరులోని 132 కేవీ నెల్లూరు థర్మల్ స్టేషన్‌లో ఆధునిక పనులు జరుగుతున్న దృష్ట్యా ఈ నెల 12, 13 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బుధవారం కోవూరు పట్టణం మరియు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్న 2 వరకు విద్యుత్ శరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. అయితే గురువారం మాత్రం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా మండల పరిధిలోని గృహాలకు విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ వినియోగదారులకు మాత్రం త్రీ ఫేస్ సరఫరా పై రెండు తేదీల్లో ఉదయం 4 నుంచి 9 వరకు మిగిలిన సరఫరా మధ్యాహ్నం 2 నుంచి 6 వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. మారిన ఈ వేళలను వ్యవసాయ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు. అత్యవసర విభాగానికి సంబంధించిన వారు ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## నులిపురుగులను నులిపేద్దాం ఆరోగ్యంగా ఉందాం



**కావలిరూరల్, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** నులిపురుగులను నులిపివేసి ఆరోగ్యంగా ఉండాలని మార్కండేయపురం ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.చెన్నకృష్ణయ్య తెలియచేశారు. కావలి రూరల్ మండలం మార్కండేయపురం ప్రాథమిక పాఠశాలనందు సోమవారం నేషనల్ డీవార్మింగ్ సందర్భంగా ఆల్బండైజల్ మాత్రలను విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.చెన్న కృష్ణయ్య, ఆశావాలెంటీర్ పి.అమలలు పాల్గొని మాట్లాడారు. నులిపురుగుల నివారణకు ఈ టాబ్లెట్లు పనిచేసి ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలియచేశారు. చేతి, కాలిగోళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భోజనానికి ముందు, తర్వాత కాళ్లను, చేతులను శుభ్రపరుచుకోవాలని తెలియచేశారు. వివిధ పద్దతుల గురించి వివరించారు. ఉదయాన్నే నిద్రలేచి కాలకృత్యాలను తీర్చుకోవడంద్వారా వనగూరే ప్రయోజనాలను తెలియచేశారు. చెప్పులులేకుండా బయట తిరగరాదన్నారు. మన చుట్టుపక్కల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాలబాలికలు కృషిచేయాలని తెలియచేశారు. బహిరంగ ప్రదేశాలలో మలమూత్రాలను విసర్జిస్తే కలిగే నష్టాలగురించి అవగాహన కల్పించడం జరిగింది.

## కేంద్రప్రభుత్వం ఉపాధిహామీ పనులకు నిధులను పెంచాలి



**కావలిరూరల్, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం ఉపాధిహామీ పనులకు నిధులు పెంచాలని వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో సోమవారం కావలి ఆర్డీఓ వంశీకృష్ణకు వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్రకమిటీసభ్యులు టి.మాల్యాద్రి మాట్లాడారు. కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకానికి నిధులు 86వేలకోట్లరూపాయలు మాత్రమే కేటాయించడం జరిగిందని తెలియచేశారు. ఇది గత సంవత్సరంలోనే కేటాయించినదన్నారు. కొత్తగా ఈ సంవత్సరం ఉపాధిహామీ పథకానికి నిధులు పెంచలేదని తెలియచేశారు. 86 వేలకోట్లరూపాయలు ఏమాత్రమూ సరిపోవని దీనిలోకూడా గత సంవత్సరం చెల్లించవలసిన బకాయిలుకూడా ఉన్నయని తెలియచేశారు. ఈ సంవత్సరం ఉపాధి కూలీలలకు తక్కువ పనిదినాలు దొరికే పరిస్థితి ఉందని తెలియచేశారు. ఉపాధిహామీ పథకానికి కనీసం 2లక్షల 50వేల కోట్లరూపాయలు నిధులు కేటాయిస్తేకాని అందరికి పనిదినాలు దొరకవని తెలియచేశారు. ఇప్పటికి ఈ పథకం బలహీనంగా నడుస్తుందన్నారు. ఇప్పుడు సవరించబోయే బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకానికి అధికమొత్తంలో నిధులు కేటాయించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కావలి మండల కార్యదర్శి ఎం.రాధాకృష్ణయ్య, కెవిపియస్ కమిటి సభ్యులు కె.జాన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిజయదుర్గా ఆస్థాన పీఠంనందు మహాచండీయాగం



**కావలిరూరల్, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం రాజు వారిచింతల పాలెంలోని శ్రీ విజయ దుర్గా ఆస్థాన పీఠంనందు ఆస్థాన పీఠం వ్యవస్థాపకులు శ్రీ పత్రి వీరబ్రహ్మయ్యస్వామి ఆధ్వ ర్యంలో 12వతేదీ బుధవారం మాఘపౌర్ణమి సందర్భంగా ఉదయం 7:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటలవరకు మహాచండీయాగం నిర్వహించడం జరుగుతుందని పత్రి వీరబ్రహ్మయ్యస్వామి సోమవారం తెలియచేశారు. ఈ మహాచండీయాగం లోకకళ్యాణం, ప్రపంచశాంతి, దేశసౌభాగ్యం, రాష్ట్రాభ్యుదయంకోసం సంకల్పించబడిందన్నారు. మాతాపితృల, సోదరీసోదరుల, యువతీయువకుల ఆబాలగోపాలంగా గల త్రిలింగవాసులైన యావన్మంది తెలుగుప్రజల సౌభాగ్యసంక్షేమంకోసం అందరికి అవసరమైన మనోవాంఛాఫలప్రాప్తికోసం, విద్యార్థుల విద్య, వినయ, వివేకాలు ఉద్యోగస్తులకు సముచితోద్యోగ జీవనవికాసాలు వివాహార్థులైన యువతీ యువకులకు యథాకాలోచిత శుభవివాహాలు సంతానార్థులకు సద్గుణ గణోపేతసంపన్న దాంపత్యఫలసంతానాలు ఘనాసక్తులకు ధనకనక వస్తువాహన వస్త్రభూషణ, భూవసతి, సౌకర్యాలు, రోగార్తులకు రోగవిముక్తి, అపమృత్యదోషం, కాలసర్పదోషం, కుజ, గ్రహాదిదోషాలు, భూతప్రేతపిశాచ బాధల నుండి విముక్తిపొందడం జరుగుతుందని తెలియచేశారు. కావలి నియోజకవర్గప్రజల సంక్షేమంకోసం ఈ యాగానికి ముఖ్య అతిధులుగా కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని జ్యోతిప్రజ్వలనంచేసి యోగపరనం అయినంతవరకు ఉండి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భక్తుల సంకల్పంగా భావించడం జరిగిందని తెలియచేశారు. ఈ యాగానికి తెలుగు రాష్ట్రాలనుండే కాకుండా ఇతర రాష్ట్రాలనుండి కూడా ఐదువేలమంది భక్తులు రావడం జరుగుతుందని తెలియచేశారు. అందరికి అన్ని వసతులు ఏర్పాటుచేసి భోజనవసతి కల్పించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ యాగానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజువారిచింతలపాలెం సర్పంచ్ పేములరాజేంద్ర పాల్గొన్నారు.

## కబ్జాకోరల్లో చిక్కుకున్న ప్రభుత్వభూములను స్వాధీనం చేసుకోవాలి పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

**దళిత సంఘర్షణ సమితి ధర్నా**

**కావలి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** కావలి ప్రాంతంలో రియల్‌ఎస్టేట్ నిర్వాహకులు ఆక్రమించుకున్న భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు యస్.మల్లి డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో నిరసన నినాదాల ప్రదర్శనతోకూడిన ధర్నా నిర్వహించారు. ఆర్డీఓకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. కావలి పరిసరప్రాంతాల్లో ప్రభుత్వభూములను, కాలువలు, చెరువులను ఆక్రమించుకుని రియల్‌ఎస్టేట్ వ్యాపారంచేశారని తెలిపారు. వారు ఎక్కువగా సిజెఎఫ్ భూములు, మేతపోరంబోకు, గుంటలు, గట్లు ఆక్రమించుకుని రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. తద్వారా కోట్లాదిరూపాయలు గడించారన్నారు. వీరేమి దానకర్ణులుకాదని దుయ్యబట్టారు. రియల్ ఎస్టేట్ మహేంద్ర పదిమందికి అన్నదానం చేశారని తెలిపారు. ఆక్రమించిన భూముల్లో ప్రభుత్వ సర్వేప్రకారం కేశవనాయుడు భూముల్లో 60 ఎకరాలు ఉందని అధికారులు తెలిపారన్నారు. ఈ భూములు స్వాధీనం చేసుకుని పేదలకు ఇల్లస్థలాలు ఇవ్వాలన్నారు. అలాగే మరికొంతమంది నేతలు ప్రభుత్వభూములు ఆక్రమించుకున్నారన్నారు. కావలి ప్రాంతంలో ఆక్రమించుకున్న 150 ఎకరాలు వెయ్యిమందికి 15 అంకణాలు చొప్పున ఇళ్లస్థలాలు పేదలకు ఇవ్వాలన్నారు. టిడిపి నాయకులు కొందరు లోపాయికారి ఒప్పందాలు చేసుకున్నారన్నారు. బోగోలు మండలంలోని తిప్పదగ్గర కొందరు చెరువులను ఆక్రమించుకున్నారన్నారు. రియల్‌ఎస్టేట్ భూములపై ప్రభుత్వ పర్యవేక్షణ లోపించిందన్నారు. రైతువారిపట్టా సర్వేనెంబరు తీసుకుని ఆ భూమిమొత్తం 50 ఎకరాలకు వర్తింపచేసి ప్రభుత్వభూమినికూడా కలుపుకుని నాయకుల ఆశీస్సులు తీసుకుని భారీగా అమ్ముకున్నారని తెలిపారు. ఉదారంగా ప్రభుత్వభూములు రియల్‌ఎస్టేట్‌వారి దగ్గరనుండి స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వభూములు ఉంటే సహించమని ఎమ్మెల్యే దీనిపై కఠినంగా ఉన్నారని తప్పకుండా భూములను స్వాధీనం చేసుకుంటామని ఆర్డీఓ చెప్పారన్నారు. ఈ ధర్నాలో జరుగుమల్లి విజయరత్నం, కత్తి ప్రభాకర్, చలంచర్ల లక్ష్మయ్య, పి.శ్రీనివాసులు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# వేడుకగా మహాకుంభాభిషేకం 108 కలిశములతో ఉరేగింపు



**బుచ్చి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** నగరపాలక పంచాయితీలోని గాంధీనగర్‌లో కొలు వైవున్న శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో సోమవారం మహా కుంభాభిషేకం నిర్వహించారు. ముందుగా భక్తులు 108 కలిశాలతో శ్రీవేణుగోపాలస్వామి గుడి వద్ద నుండి ఉరేగింపు



నిర్వహించారు.సాయి నామసం కీర్తనలతో పట్టణం పరవశించింది. స్వామి వారికి మొదటికాకాడహారతి,పూలంగిసేవ నిర్వహించారు.స్వామి వారికి పంచామృతాభిషేకాలుచేశారు.ఉదయంగణపతిపూజ,కలశారాధన,శాంతిపొష్టిక హోమాలునిర్వహించారు.గోపూజ కార్యక్రమాలుచేశారు.భక్తులుపెద్ద ఎత్తున పాల్గోని స్వామి వారిని దర్శించుకున్నారు.మధ్యహ్నా అన్న ప్రసాద వితరణ జరిగింది. ఉభయకర్తలుగా మేదేపల్లి వెంకటేశ్వర్లు-లక్ష్మీ ప్రసన్న,మేళ్ళచెర్వు ఆంజనేయశర్మ బ్రదర్స్ వ్యవహారించారు.కార్యక్రమాలను కమీటివారు పర్య వేక్షించారు.

## 30వ రోజు కొండ్లపూడిలో గడపగడప గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నమ్ముకున కార్యకర్తలకు అండగా నిలిచి భరోసానిచ్చిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలో ఆదర్శంగా తీసుకుని తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా ఆయన బాటలోనే పయనిస్తు న్నారు. ప్రతి గ్రామంలో గడపగడపకు కార్యక్రమం చేపట్టి ప్రజలకు చేరుతున్నారు. అడుగుపెట్టిన ప్రతి గ్రామంలో స్థానిక ప్రజలు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డికి బ్రహ్మారథం పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న సాగు తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి సమస్యలను తెలుసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని అన్న చెప్పిన మాటలే పూర్తిగా తీసుకుని గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముచ్చటగా మూడోసారి రూరల్ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటామని తెలిపారు.

## తాగునీటి కుళాయి పన్నుబకాయిల వసూళ్లను వేగవంతం చేయండి : అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగ వంతంగా పూర్తి చేసి, 100 లక్ష్యాలను సాధించాలని అదనపు కమిషనర్ నందన్ సచివాలయ అమె నిటీస్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, టిడ్కో విభాగం, హౌసింగ్ విభాగం, సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో సోమ వారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ పన్నుల వసూళ్లకు ప్రతిరోజు ఉదయం నుంచి క్షేత్రస్థాయిలో పర్య టించాలని సూచించారు. పన్ను బకాయిలు ఉన్న ప్రతి ఒక్క ఆస్తి యజమానికి నోటీసులు జారీ చేసి నిర్దేశించిన సమయంలోపు చెల్లించని పక్షంలో తాగునీటి కుళాయి కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరికలు తెలియజే యాలన్నారు. అందుబా టులో లేని భవన యజమానులను ఫోన్ ద్వారా సంప్రదించి ఆన్లైన్ పేమెంట్ చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెల 31వ తేదీ నాటికి నిర్దేశించిన లక్ష్యాలను అం దుకునేందుకు కేవలం 48 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని గుర్తు చేశారు. సచివాలయాల వారీగా సంబంధిత డీ.ఈ.ఈ. లు ఏ.ఈ. లు పన్ను వసూళ్ల ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొని మొండి బకాయిలు వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయాల వారీగా నిర్దేశించిన వారాంతపు లక్ష్యాలలో కనీసం 25 శాతం తగ్గకుండా వసూలు చేయాలని సూచించారు. ఇంటింటి సర్వేలో భాగంగా గుర్తించిన డబల్ ఎంట్రీలు, రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించబడిన కుళాయిలు తదితర వాటి పూర్తి నివేదికను కౌన్సిల్ వారికి నివేదించిన పిదపకౌన్సిల్ వారి అనుమతితోసి.డి .ఎం.ఏ. వారికి నివేదికలు పంపిన పిదప తదుపరి చర్యలు చేపట్టుట కొరకు సచివాలయాల వారీగా లిస్టును అందజేయాలని అదనపు కమిషనర్ సూచించారు.

అడ్మిన్లు,కార్యదర్శులు సమన్వయంతో వసూళ్ల చేయాలి.. తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లలో వార్డు సచివాలయ అడ్మిన్, కార్యదర్శులను సమన్వయం చేసుకుంటూ అమెనిటీస్ కార్యదర్శులు వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కమిషనర్ సూచించారు. మొండి బకాయిదారులను గుర్తించి అమలులో వున్న మున్సిపల్ చట్ట ప్రకారం వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గృహాలలో స్టేజ్ కన్వర్షన్, ఆప్షన్ 1 2 ప్రక్రియలు పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. వారంలో కచ్చితంగా ఒక స్టేజ్ కన్వర్షన్, ఒక గృహ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టిడ్కో గృహాలలో లబ్ధిదారులను సచివాలయాల వారీగా చేర్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని, గృహ సముదాయాల ప్రాంగణంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించామని లబ్ధిదారుల్లో అవగాహన పెంచాలని అదనపు కమిషనర్ అమెనిటీ కార్యదర్శులకు సూచించారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ.శ్రీనివాసరావు, డి.ఈ.ఈ. సుధేష్ణ , రఘురాం, ముజాహిద్దీన్,ప్రసాద్ ఏ.ఈ.లు రమణారెడ్డి,అంజి రెడ్డి, హౌసింగ్,వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షల్లో ఒత్తిడి అధిగమిస్తేనే ఉత్తమ ఫలితాలు



**కోవూరు, ఫిబ్రవరి 10ప్రభాతవార్త :** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఢిల్లీ నుంచి నిర్వహించిన పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని వీడియో ప్రసారం చేయగా కోవూరులోని బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు వీక్షించారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఒత్తిడితో కాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులందరూ తమ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఒక ప్రత్యేకమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకుని క్రమ పద్ధతిలో విద్యను అభ్యసించాలన్నారు. పరీక్షలంటే బెరుకుతనాన్ని విడనాడి తాము నేర్చుకున్న పాఠ్యాంశాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని పరీక్షకు హాజరైతే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. పరీక్షా పే చర్చ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ సందేశంతో స్ఫూర్తి పొంది ఉత్తమ ఫలితాల సాధనకు సంసిద్ధులు కావాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# అదానీ పోర్ట్ ప్రభావిత గ్రామాల రైతుల ఆర్థిక ఎదుగుదలకు కృషి




**ముత్తుకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** అదానీ పోర్టు ప్రభావిత, పరిధి ప్రాంతాల రైతులకు ఆర్థిక ఎదుగుదలకు స్నేహ బంధనం కింద ట్రాక్టరు, ఇ రిక్షా, మోటారు అనుసంధాన పురుగుమందుల స్ప్రేయర్లు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ (ఎకెపిఎల్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకెపిఎల్, సిఎస్ఆర్ విభాగంలో అదానీ ఫౌండేషన్ కింద రైతులకు సాధికారత కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. దీనీ కోసం రైతులకు వ్యవసాయ భూముల ఉత్పాదకతను పెంచడానికి వివిధ వ్యవసాయ పద్ధతులు అందిస్తున్నామన్నారు. తద్వారా వారి ఆదాయ స్థాయి పెరుగుతుందని పేర్కొన్నారు. రైతులకు స్నేహ బంధనం కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రైతులు అదాని ఫౌండేషన్ ద్వారా వ్యవసాయ ఇన్‌ఫుట్ ఖర్చును తగ్గించడం, భూమి యొక్క యూనిట్ ప్రాంతానికి పంట ఉత్పత్తిని పెంచడం ద్వారా ఆర్థిక, సామాజిక రంగాల్లో రైతులకు ఆర్థిక సాధికారత కల్పించడానికి ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం సిఎస్ఆర్ ప్రాజెక్ట్ ద్వారా అన్నపూర్ణ, సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ మాట్లాడుతూ అదానీ ఫౌండేషన్ ద్వారా వేరుశెనగ విత్తనాలు, జిప్సం, మోటరైజ్డ్ స్ప్రేయర్లు, హార్టికల్చర్ ప్లాంట్లు, ఇతరుల వ్యవసాయ ఇన్పుట్ మద్దతును ఎకెపిఎల్ అనుబంధించబడిన రైతులకు, ముఖ్యంగా నారికేలపల్లి, రామనగర్, ఆర్కాట్ పాలెం, కృష్ణపట్నం వంటి పరిసర గ్రామాల రైతులకు అందిస్తోందని అన్నారు. గణేష్ ఉమెన్స్ గ్రూప్ ఆఫ్ అర్కాట్ పాలెం అనే 10 మంది మహిళల బృందం ఫ్లోర్ క్లీనర్ తయారీ శిక్షణను పూర్తి చేసిందని, విఘ్నేష్ ఉమెన్స్ గ్రూప్ 2025 ఫిబ్రవరి 9న పశువుల మిశ్రమ ఫీడ్ తయారీ శిక్షణను పూర్తి చేసిందని ఎకెపిఎల్ సిఇఒ చెప్పారు. సుమారు 250 మంది రైతులు, గ్రామీణ మహిళలు, యువకులు రైతు స్నేహ బంధనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెఎఫ్‌పిసిఎల్ సిఇఒ వెంకటేశ్వర్లు, హెడ్ కార్పొరేట్ వ్యవహారాలు మృత్యుంజయ రామ్, హెడ్‌హెచ్ఆర్ అండ్ అడ్మిన్ అనురాగ్ ద్వివేది, హెడ్ సెక్యూరిటీ మేజర్ వెంకటేష్ భాస్కర్, జెడ్పిహెచ్ఎస్ కృష్ణపట్నం హెడ్ మిస్ట్రెస్ పి. సరళ, ఎడ్యుకేటర్ డి. రాధిక, శీనయ్య కటారి, తలగ్రామ కాపు, గోవిందయ్య, మొలకమ్మ, ఎ. పెద్ద కాపు, గోవిందయ్య బుచ్చిన్నగరి, నడిపి కాపు, ఏడుకొండలు, ఆర్కాట్ పాలెంకు చెందిన చిన్న కాపు, వావిల వెంకట్ రమణ, పెద్ద కాపు, షేక్ షఫీ, డాక్టర్ సిహెచ్ రమేష్ బాబు, టి రవీంద్ర, అరుణ్, షేక్ షాహుల్ హమీద్, పి. మురళి, కె రమేష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కస్తూర్భాగాంధి బాలికా విద్యాలయంలో అర్ధరాత్రి ముసుగుదొంగ హల్‌చల్



**కావలి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త** కస్తూర్భాగాంధి బాలికావిద్యాలయంలోకి అర్ధరాత్రిపూట ఒక ముసుగుదొంగ హల్‌చల్‌చేసి విద్యార్థినులను భయకంపితులను చేసిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ వార్త విన్న తల్లిదండ్రులు హుటాహుటిన విద్యాలయంవద్దకు పరుగులుతీశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరులోని జగనన్నకాలనీ సమీపంలో కస్తూర్బా బాలికా విద్యాలయంను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ విద్యాలయంలోనే హాస్టల్‌కూడా ఉంది. సెక్యూరిటీ లేకపోవడం, ఉపాధ్యాయులందరూ వారి వారి ఇళ్లకు వెళ్లిపోవడంతో విద్యార్థినులు మాత్రమే ఉండాల్సివస్తుంది. దీంతో రాత్రి గుర్తుతెలియనివ్యక్తి ముసుగువేసుకుని విద్యాలయంలోకి జొరబడ్డాడు. గాఢనిద్రలో ఉన్న విద్యార్థినులు అలికిడికి భయపడి లేయడంతో ఆగంతకుడినిచూసి బెంబేలెత్తిపోయారు. సమీపంలో అసంపూర్తిగా ఉన్న జగనన్న మెగాలేఅవుట్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు ప్రచారంకూడా లేకపోలేదు. ఈ నేపధ్యంలో గుర్తుతెలియని వ్యక్తి ముసుగుధరించుకుని విద్యాలయంలోకి చొరబడడంతో విద్యార్థినులు హడలిపోయారు. కొంతమంది విద్యార్థినులపైనబడి జడలులాగి గందరగోళం సృష్టించాడని ప్రచారం సాగుతుంది. ముసుగుదొంగ విద్యాలయంలోకి చొరబడ్డాడన్న విషయం తెలుసుకుని విద్యార్థినుల తల్లిదండ్రులు విద్యాలయానికి వచ్చి గగ్గోలుపెట్టారు. ఈ వార్త దావానలంలా వ్యాపించడంతో పోలీసులు రంగప్రవేశంచేసి విచారిస్తున్నారు. వెంటనే సెక్యూరిటీని ఏర్పాటుచేసి విద్యార్థినులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా : మాలేపాటి



**దగదర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** సమస్య పరిష్కారం కోసం వచ్చిన ప్రతి ఒక్కరి సమస్య తీరుస్తానని మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రమైన దగదర్తి గ్రామంలోని మాలేపాటి స్వగృహానికి సోమవారం ప్రజలు అత్యధిక సంఖ్యలో చేరుకున్నారు. మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు వచ్చిన వారందరి సమస్యలు తెలుసుకున్నారు. వారి వద్ద నుండి అర్జీల రూపంలో సమస్యలను రాతపూర్వకంగా స్వీకరించారు. త్వరితగతిన అధికారులతో మాట్లాడి ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమయ్యేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రైతుల పొలాల సమస్యలు, తాగునీటికి, విద్యుత్ సౌకర్యం లేక వారు పడుతున్న అవస్థలను గుర్తించారు. అదే విధంగా గృహ నిర్మాణానికి తనవంతుగా నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మండల నాయకులు మాలేపాటి సుధాకర్, కంచర్ల కృష్ణ, మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అదే విధంగా వచ్చిన అర్జీదారులందరికి వారి ఇంటి వద్దనే భోజన సదుపాయాన్ని కల్పించారు.

## నేడు కోనలో పెనుశిల లక్ష్మీనృసింహుని పుష్పయాగానికి అంకురార్పణ



పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి10 ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి బుధవారం మాఘ పూరిమ సందర్భంగా నిర్వహించనున్న పుష్పయాగానికి మంగళవారం సాయంత్రం అంకురార్పణ నిర్వహించనున్నట్లు ఆలయ అర్చక స్వాములు తెలిపారు. పుష్పయాగంలో బాగంగా బుధవారం ఉదయం 8 గంటలకుస్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం(అభిషేకం), సాయంత్రం 4 గంటలకు స్వామి వారికి పలు రకాలైన పుష్పాలతో పుష్పయాగం,రాత్రి 8 గంటలకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గోనుపల్లి గ్రామానికి చెందిన మద్దిశెట్టి చిరంజీవి,దేవసేనలు వ్యవహరిస్తున్నారు.

# పాత డంపర్ బిన్స్ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** నగర వ్యాప్తంగా ఉన్న పాత డంపర్ బిన్స్ స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసి పారిశుధ్య నిర్వహణ పను లను మెరుగుపరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక బట్వాడిపాలెం సెంటర్, వెహికల్ షెడ్, టీ.బి హాస్పిటల్ వెహికల్ షెడ్,బారా షహీద్‌దర్గా తదితర ప్రాంతాల్లో పర్యటించారు.వెహికల్ షెడ్ లో నూత నంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. టీబి హాస్పి టల్ వెహికల్ షెడ్‌లో చెత్త తరలింపు వాహనాలను పరిశీలించారు. వాహ నాలకు అవసరమైన పెయింటింగ్ పనులు, మరమ్మతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.ప్రతిరోజు అన్ని డివిజన్లలో చెత్త సేకరణ వాహనాలు తిరిగే విధంగా పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. స్థానిక బారాషహీద్ దర్గా ప్రాంగణంలో ఉంచిన నూతన పుష్ కార్టులు, డంపర్ బిన్స్ లను కమిషనర్ పరిశీలించారు. అవసరమైన అన్నిచోట్లవా టిని విని యో గించాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగం డి.ఈ. ఈ. రఘురాం, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు మా దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారాలు పొందండి అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో స్థానిక సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారాలు పొందాలని అదనపు కమిషనర్ వై.ఓ.నందన్ ప్రజలకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీ కరించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలను పొందేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపిస్తున్నారని, అయితే బ్యాంకు రుణాలు పొందేందుకు తప్పనిసరిగా మంచి సిబిల్ స్కోర్ వారికి ఉండాలని సూచించారు. టిడ్కో గృహా లు క్యాన్సిల్ అయిన వారికి వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించడంతో పాటు, ఆయా గృహాలను నూతన లబ్ధిదారులకు కేటాయించనున్నామని అద నపు కమిషనర్ తెలిపారు. ప్రజలనుంచి ఎక్కువగా రోడ్ల మరమ్మతు పనులు, నూతన రోడ్ల మంజూరుకు, నూతనంగా డ్రైను కాలువల నిర్మాణం కోసం విజ్ఞాపి నలు అందుకుంటున్నామని తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో స్థానికులు కూడా భాగస్వాములు అయితే పనులు మరింత పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయగలమని తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరి ష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విభాగాల వారీగా ఇంజనీ రింగ్ -25, హౌసింగ్-40, టౌన్ ప్లానింగ్-9, రెవెన్యూ-1, అకౌంట్స్-2, మొత్తం 77 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సి.పి హిమబిందు, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మా పాఠశాలలోనే మేము చదువుకుంటాం



కలువాయి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త మా పాఠశాలలోనే మేము చదువు కుంటాం మా పాఠశాల మాకు కావాలంటు మండలంలోని పెన్నబద్వేలు ప్రాథమికోన్నత పాఠశాల (న్యూకాలనీ) కి చెందిన విద్యార్థుల తల్లిదండ్రు లు,ఎస్ఎంసి సభ్యులు,ప్రజాప్రతినిదులు సోమవారం పాఠశాల ముందు ఆందోళన చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని సచివాలయంతోపాటు పాఠశాలలోని కి సిబ్బందని వెళ్ళనివ్వకుండా గేట్లు మూసి వేశారు.ప్రస్తుతం ఈ పాఠశాలలో ఒకటి నుండి 8 వరకు విద్యార్థులు 122 మంది ఉండగా అందులో 6,7 తరగతులకు సంబందించి 52 మంది ఉండగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నిబంధనల కారణంగా 6,7,8 తరగతుల విద్యార్థులను కలువాయి జడ్‌పి హైస్కూల్ నందు విలీనం చేసేందుకు ప్రతి పాదనలు పంపారు. విద్యార్థులు ప్రతి రోజు 4 కిలో మీటర్ల దూరం ప్రయాణించి పాఠశాలకు వెళ్ళాలంటే ఇబ్బంది కరంగా ఉంటుందని తల్లిదండ్రులు ఈ ప్రతిపాదన వ్యతిరేఖిస్తున్నారు.

# విద్యార్థుల మెరుగైన ఆరోగ్యం కోసం నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి : జిల్లా కలెక్టర్ ఆనంద్




**నెల్లూరు, ఫిబ్రవరి10,ప్రభాతవార్త - కలెక్టరేట్** విద్యార్థులందరూ ఆరోగ్య వంతంగా ఉండేందుకు నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని మూలాపేట ఈఎస్ఆర్ఎం నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల ఆవశ్యకతపై కలెక్టర్ వివరించారు. పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక ఎదుగుదల లేకపోవడం వంటి ఆరోగ్య సమస్యల నివారణకు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఈ మాత్రలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఈ మాత్రలను విద్యార్థులకు అందించేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, డిఇవో బాలాజీరావు, సమగ్రశిక్ష ఎపిసి వెంకటసుబ్బయ్య, హెచ్ఎం శివరామప్రసాద్, స్థానిక వైద్యాధికారి ప్రతిమారెడ్డి, ఆశా, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## మదాసును కలిసిన బిసి సంఘం నాయకులు



**కలువాయి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** మాజీ శాసన మండలి సభ్యులు మాదాసు గంగాధరంను కలువాయి మండల బిసి సంఘం నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు అరిబోయిన మల్లికార్జునయ్య ఆదర్యంలో సోమవారం కుల్లూరులోని మాదాసు స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి మాదాసు దంపతులను ఘనంగా సత్కరించారు. మండలంలోని అనేక అంశాలపై సంఘనాయకులు మాదాసుతో మాట్లాడారు.అనంతరం మాదాసు గంగాదరం ఇంటి ముందు జరిగిన మాదాసు సేతురామయ్య వర్ధంతివేడుకల్లో వీరితోపాటు మండలంలోని పలువురు అధికారులు,ప్రజాప్రతినిధులు గ్రామస్తులుమాదాసు అభిమానులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

## బద్దివోలు గ్రామంలో పోలీసు పికిటింగ్



**మనుబోలు ఫిబ్రవరి 10 ప్రభావార్త** మనుబోలు మండలంలోని బద్దివోలు గ్రామంలో గత ఆదివారం ఘర్షణలు జరిగిన నేపద్యంలో గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. గ్రామంలో ముం దు జాగ్రత్త చర్యగా పికెట్ ఏర్పాటు చేసినట్లు సిఐ శివరామకృష్ణ, ఎస్ఐ శివ రాకేష్ తెలిపారు. సిఐ బద్దివోలు హరిజనవాడ ప్రజలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు.

## స్మశాన స్థలానికి దారి చూపాలంటు తహసిల్దారుకి వినతి



**కలువాయి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** మృతి చెందిన వ్యక్తికి అంత్యక్రియలు చేసేందుకు శ్మశానానికి వెళ్లడానికి దారి లేక ఇంటి వద్ద 2 రోజుల నుండి మృతదేహాన్ని ఉంచుకొని ఉన్నామంటు కలువాయి తహసిల్దారు కార్యాలయంలో డిప్యూటి తహసిల్దారు డబ్బుగుంట వెంకటేశ్వర్లు ముందు సోమవారం కాలనీ వాసులు వాపోయారు.మండలంలోని బాలాజి రావు పేట ఎస్‌సి కాలనీకి చెందిన ఆప్రాంత వాసులు ఈ విషయాన్ని వినతి పత్రం ద్వారా తహసిల్దారు కార్యాలయం నుందు డిప్యూటి తహసిల్దారుకు అందజేశారు. ఇందుకు స్పందించిన డిప్యూటి తహసిల్దారు వెంటనే ఆర్ఐ, విఆర్ఒలను, గ్రామానికి పంపించి అంత్యక్రియలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు.దారి స్థలానికి సంబందించి న ఒక వ్యక్తి ఆక్రమించారంటు కాలనీ వాసులు వినతి పత్రంలో తెలిపారు.

## ప్రతిరైతు తప్పనిసరిగా యూనిక్ ఐడిలను తీసుకోవాలి



కలిగిరి,పిబ్రవరి10, ప్రభాతవార్త; కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరైతు యూనిక్ 'ఐడి'లను పొందాలని కలిగిరి మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు తెలిపారు. సోమవారం కలిగిరి మండలం వెలగపాడు రైతుసేవాకేంద్రం పరిది లోని పాతనాపురం గ్రామంలో రైతులతో ఎఇ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూప్రతిరైతు వ్యవ సాయ ఐడికోసం రైతుకు సంభందించిన ఆదార్,పట్టాదార్‌పాస్‌పుస్తకము,ఆదార్ లింకైన పోన్ నంబ ర్‌తో విఏఎలను సంప్రదించి యూనిక్ఐడిలను పొందా లన్నారు. ఇకపై ప్రతిరైతుకు 11అంకెల కార్డురాబోతుందన్నారు. ఈఐడిద్వారానే రైతులకు పియంకిసాన్,అన్నదాత సుఖీబవ,ఇతర పథకాలు రావడం జరుగు తాయన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశంలోని రైతులందరిక ఒకే యూనిట్ కిందకి తీసుకువచ్చేక్రమంలో ఈ11అంకెల ఐడితీసుకురాబోతుందని సురేష్‌బాబు తెలిపారు.దీనిపై ఎలాంటిసందేహాలు ఉంటే మండలంలోని రైతుసేవాకేం ద్రము, వ్యవసాయకార్యాలయము, ఉద్యానవన అధికారులతో సంప్రదించవచ్చన్నారు.

# షాపింగ్ సెంటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్‌గా గోపాలకృష్ణ ఎంపిక

-రాష్టంలో షాపింగ్‌మాల్స్ అభివృద్ధికి కృషి
-ప్రత్యేక ఇండస్ట్రీగా రాష్ట్ర షాపింగ్‌మాల్స్‌కు గుర్తింపు
-విలేకరుల సమావేశంలో డాక్టర్ మాచాని గోపాలకృష్ణ వెల్లడి




**నెల్లూరు,ఫిబ్రవరి10 ప్రభాతవార్త-విద్య** తనను షాపింగ్‌మాల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌సిఎఐ) డైరెక్టర్‌గా ఎంపిక చేయటం సంతోషంగా ఉందని, ఎస్‌సిఏఐ డైరెక్టర్‌గా తన శక్తివంచన లేకుండా విధులు నిర్వహిస్తామని ఎంజి బ్రదర్స్ ఆటోమొబైల్స్ ప్రైయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మాచాని గోపాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక ఎంజిబి మాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎస్‌సిఏఐ అసోసియేషన్‌లో కేవలం ఆరుమంది డైరెక్టర్లు మాత్రమే ఉంటారని ,షాపింగ్ మాల్స్‌లు గ్రూప్ ఇండియా డైరెక్టర్ శిబు ఫిలిప్స్, ఇనార్బిట్ మాల్స్ ఇండియా ప్రవేయివేట్ లమిటెడ్ ఇసీఓ రజనీష్ మహజన్, వెస్టర్లీ రిటైల్ ప్రయివేట్ లిమిటెట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి దలీప్ సెహగల్, డిఎల్ఎఫ్ షాపింగ్ మాల్స్ ఈడి పుష్పా బెక్టర్, అనరాక్ రిటైల్ అడ్వైజర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఎండి అనుజ్ క్రేజీవాల్, పయనీర్ ప్రాపర్టీజోన్ సర్వీసెస్ సిఈఓ నజీబ్ కునిల్ ల తరువాత మన రాష్టం నుండి ఈ అవకాశం తనకు దక్కటం పట్ల విధేయుడినై ఉంటామన్నారు. దేశంలోని షాపింగ్ పరిశ్రమ కీలకంగా పనిచేస్తుదన్నారు. 2008లో స్థా పించబడి 1956సెక్షన్ 25క్రింద నమోదు కాబ డిందని పేర్కొన్నారు. లాభాపేక్ష లేకుండా పనిచేస్తూ దేశంలోని షాపింగ్ పరిశ్రమ పురోభివృద్ధికి పాటు పడుతుందన్నారు. ఏడాదికి దేశవ్యాప్తంగా 27వేల కోట్ల వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తూ సుమారు1.2 కోట్ల మందికి ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగిందాన్నరు.షాపింగ్‌మాల్స్ పరిశ్రమద్వారా ప్రభుత్వానికి 50వేల కోట్లు ట్యాక్ రూపంలో ఏడాదికి చెల్లించటం జరుగుతుందన్నారు. 2020లో తాను సౌత్ ఇండియా డాప్టర్ ప్రారంభం నుండి ఈ సంస్థ ఎదుగుదలకు అంకిత బావంతో పనిచేశామని, తాను ప్రతిష్టాత్మకమైన ఇండియన్ స్కూల్‌ఆఫ్ బిజినెస్ నుండి డాక్టరేట్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్ ద్వారా మాస్టర్ డిగ్రీని పొందటం జరిగిందన్నారు. తమ అనుభంతో జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య వేదికల్లో సంస్థను మరింత పురోభివృద్ధి సాధించేలా పనిచేస్తామన్నారు. దేశంతోపాటూ రాష్టంలో షాపింగ్‌మాల్స్‌ను ఒకే తాటిపైగి తీసుకువచ్చి సమస్యల సాధనకు పాటుపడతామన్నారు. మాల్స్ నిర్వాహకులకు కావాల్సిన రాయితీలు, అభివృద్దికి చేపట్టాల్సిన పనులు తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లనున్నామన్నారు. రాష్టంలో పొటెన్షియల్‌గా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో అవుత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించటం ద్వారా అనేక సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తాయన్నారు. ఇంత పెద్ద నెట్‌వర్క్ ఉన్న తమ మాల్స్‌ను ప్రత్యేక ఇం డ్రస్ట్రీగా గుర్తించాలని ఆయన కోరారు. వచ్చేనెలలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లను కలిసి తమ ప్రణాళికలను వివరించనున్నామన్నారు. మా ల్స్‌నిర్వాహకులు వారి వారి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంతో మాట్లాడి సాధనకు కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.